కొత్తగా 20 కేజీబీవీలు

- ఇంటర్ వరకు మరో 22 అప్‌గ్రేడ్
- 15,16న ఎస్ఎస్ఏ పీఏబీ
- కేంద్రానికి రాష్ట్ర విద్యాశాఖ ప్రతిపాదనలు

హైదరాబాద్, ఫిబ్రవరి 6 (నమస్తే తెలంగాణ) : రాష్ట్రంలో 2024–25 విద్యాసంవత్సరానికి కొత్తగా మరో 20 కేజీబీవీ (కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు)లు రానున్నాయి. వీటి ఏర్పాటుకు విద్యాశాఖ ప్రతిపాదనలు రూపొందించింది. విద్యాపరంగా వెనుకబడ్డ జిల్లాల్లో ఈ కేజీబీవీలను ఏర్పాటు చేయనున్నారు. ఇవేకాకుండా మరో 22 కేజీబీవీలను ఇంటర్ వరకు అప్‌గ్రేడ్ చేసేందుకు అనుమతివ్వాలని విద్యాశాఖ కేంద్రప్రభుత్వాన్ని కోరింది. ఈ రెండు ప్రతిపాదనలను ఈ నెల 15,16 తేదీల్లో ఢిల్లీలో జరిగే సమగ్రశిక్ష ప్రాజెక్టు అప్రూవల్ బోర్డు (ఎస్ఎస్ఏ పీఏబీ) సమావేశం ముందుంచనున్నారు. ఇప్పటివరకు విద్యార్థులకు ఉచితంగా యూనిఫారాలిస్తుండగా, ఈసారి షూ, బ్యాగ్, టై, బెల్ట్ వంటి వాటిని అదనంగా చేర్చారు. ఇందుకు రూ. 270 కోట్లవుతుందని అధికారులు అంచనా వేశారు. వేలాది మంది పేద బాలికలను అక్కున చేర్చుకొని.. చక్కటి చదువులందించే కేజీబీవీలకు ఏటేటా డిమాండ్ పెరుగుతూ వస్తున్నది.

515 కు చేరే అవకాశం..

జాతీయ సగటు కన్నా తక్కువ మహిళా అక్షరాస్యత ఉన్న మండలాల్లో కేజీబీవీలను ఏర్పాటు చేస్తున్నారు. ఈ విద్యాలయాలు రాష్ట్రంలో విజయవంతంగా నడుస్తున్నాయి. ఉత్తమ ఫలితాలను సాధిస్తున్నాయి. జిల్లాల విభజనతో రాష్ట్ర ప్రభుత్వం పలు మండలాలను విభజించి కొత్త మండలాలను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఆయా కొత్త మండలాల్లో కేజీబీవీలను ఏర్పాటు చేయాల్సి ఉన్నది. రాష్ట్ర ఆవిర్భావ సమయంలో కేవలం 391 కేజీబీవీలుండేవి. 2017–18లో 84 కేజీబీవీలను మంజూరుచేశారు. గతేడాది కొత్తగా 20 కేజీబీవీలు మంజూరుతో వాటి సంఖ్య 495కి చేరింది. 2024–25 లో మరో 20 కొత్త కేజీబీవీలను నెలకొల్పేందుకు ప్రతిపాదనలు పంపించారు. ఇందుకు ఆమోదం లభిస్తే కేజీబీవీల సంఖ్య 515కు చేరుతుంది. కేజీబీవీలను గతంలో పదోతరగతి వరకు మాత్రమే నిర్వహించగా, ఏటా కొన్నింటిని ఇంటర్ వరకు అప్‌గ్రేడ్ చేస్తున్నారు.

రెండేండ్లకు బడ్జెట్ ప్రతిపాదనలు

ఎస్ఎస్ఏ పీఏబీని ఏటా ఒకసారి నిర్వహిస్తారు. అయితే రెండేండ్లకు ఒకసారి నిర్వహించేందుకు కేంద్రం సన్నాహకాలు చేస్తోంది. ఇందులోభాగంగా 2024 –25, 2025– 26 రెండు విద్యాసంవత్సరాలకు రాష్ట్ర విద్యాశాఖ అధికారులు బడ్జెట్ ప్రతిపాదనలు కేంద్రానికి సమర్పించారు. 2024 –25 విద్యాసంవత్సరానికి రాష్ట్రం నుంచి రూ. 2,700 కోట్లకు ప్రతిపాదనలు పంపించారు. అయితే కేంద్రం రూ.1,913 కోట్లకు సీలింగ్ విధించింది. పది రోజుల్లో జరుగనున్న పీఏబీ సమావేశంలో కేంద్రం ఎంత మేరకు కేటాయించనున్నదో తేలనున్నది.

టీవీవీపీలో 317 జీవో అమలు

హైదరాబాద్, ఫిబ్రవరి 6 (నమస్తే తెలంగాణ): తెలంగాణ వైద్య విధాన పరిషత్తు (టీవీవీపీ) పరిధిలో పనిచేస్తున్న స్టాఫ్ నర్సులకు 317 జీవో అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు పరిషత్తు కమిషనర్ అజయ్ కుమార్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఒకవేళ స్పౌజ్ కేసులు, ఇతర కారణాల వల్ల జోన్ మార్పు కోరుకొనే ఉద్యోగులు గురువారంలోపు దరఖాస్తు చేయాలని సూచించారు. టీవీవీపీ పరిధిలో దాదాపు 2 వేల మంది స్టాఫ్ నర్సులు పనిచేస్తున్నారు.

అటు వీసీకి పోటీ.. ఇటు ఈసీ నామినీ

- వీసీల నియామక సెర్చ్ కమిటీల ఎంపికలో విచిత్రాలు
- సందిగ్ధంలో పలువురు ప్రొఫెసర్లు

హైదరాబాద్, ఫిబ్రవరి 6 (నమస్తే తెలంగాణ): యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్‌ను (వీసీ) ఎంపికను చేపట్టే కీలకమైన సెర్చ్ కమిటీల కూర్పులో చిత్రాలు వెలుగుచూస్తున్నాయి. వీసీ పోస్టుకు పోటీపడే వారిని వర్సిటీ పాలకమండలి ఈసీ నామినీల ఎంపికకు పరిశీలిస్తున్నారు. దీంతో వీసీ పోస్టుకు దరఖాస్తు చేసిన వారే.. ఈసీ నామినీగా ఎంపికయ్యే అవకాశాలున్నాయి. ఈసీ నామినీగా ఎంపికైతే వీసీ పోస్టుకు పోటీ నుంచి తప్పుకోవాల్సి ఉంటుందని కొందరు ప్రొఫెసర్లు మదనపడుతున్నారు. శాతవాహన వర్సిటీ వీసీ పోస్టుకు పోటీపడుతున్న ఓ సీనియర్ ప్రొఫెసర్ పేరును సెర్చ్ కమిటీలో అదే వర్సిటీ పాలకమండలి నామినీగా ఎంపికచేసేందుకు పరిశీలిస్తున్నారు. దీంతో సదరు ప్రొఫెసర్ పాలకమండలి నామినీగా ఉండటమా? లేక వీసీ పోస్టుకు పోటీపడటమా? అన్నది తేల్చుకోలేకపోతున్నారు. దీని పట్ల ఆయన ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వీసీల దరఖాస్తులను పరిశీలించే (స్క్రూటినీ) మరో ప్రొఫెసర్ జేఎన్టీయూ వీసీ పోస్టుకు పోటీ పడుతున్నారు. దీంతో ఆయన తన దరఖాస్తును తానే పరిశీలించుకోవాల్సి ఉంటుంది. దీనిపైనా సదరు ప్రొఫెసర్ దేనికి ప్రాధాన్యమివ్వాలని తర్జనభర్జనలు పడుతున్నారు. సెర్చ్ కమిటీల్లో వర్సిటీ పాలకమండలి నామినీల ఎంపిక ప్రక్రియను ప్రభుత్వం ఇటీవలే చేపట్టిన విషయం తెలిసిందే. ఇందుకోసం మంగళవారం శాతవాహన, ఓయూ, జేఎన్టీయూ వర్సిటీల పాలకమండలి సమావేశాలను హైదరాబాద్‌లోని ఉన్నత విద్యామండలి కార్యాలయంలో నిర్వహించారు. దీనికి విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం హాజరయ్యారు. ఉస్మానియా ఈసీ నామినీలుగా ముగ్గురి పేర్లను ప్రతిపాదించారు. వీరిలో న్యాక్ మాజీ డైరెక్టర్ ప్రసాద్, మరో ఇద్దరు ఉన్నట్టు తెలిసింది.

నేడు రెండు వర్సిటీలకు

బుధవారం తెలంగాణ, పొట్టి శ్రీరాములు తెలుగు వర్సిటీ, కాకతీయ పాలకమండళ్లు భేటీ కానున్నాయి. వీటిలో ఈ రెండు వర్సిటీలకు ఈసీ నామినీలను ఎంపికచేయనున్నది. జేఎఫ్ఎఫ్ఏయూ పాలకమండలి భేటీ 9న నిర్వహణకు షెడ్యూల్‌ను రూపొందించారు.

- డాక్టర్ ప్రీతిరెడ్డికి చాంపియన్స్ ఆఫ్ చేంజ్ అవార్డు

మహారాష్ట్ర గవర్నర్ రమేశ్ బయస్ చేతులమీదుగా ప్రతిష్ఠాత్మక 'చాంపియన్స్ ఆఫ్ చేంజ్–2024' అవార్డును అందుకొంటున్న మల్లారెడ్డి వర్సిటీ డైరెక్టర్ డాక్టర్ సీహెచ్ ప్రీతిరెడ్డి

ఎస్సీ యువతకు ఐటీ కోర్సుల్లో ఉచిత శిక్షణ

హైదరాబాద్, ఫిబ్రవరి 6 (నమస్తే తెలంగాణ): ఎస్సీ యువతకు ఉచితంగా నైపుణ్య శిక్షణతోపాటు ఉద్యోగావకాశాలు కల్పించనున్నట్టు సావిత్రి బాయి ఉమెన్ వెల్ఫేర్ సొసైటీ ప్రాజెక్టు మేనేజర్ ఆది నారాయణ తెలిపారు. డిజిటల్ మార్కెటింగ్ (ఇంటర్ లేదా డిగ్రీ), ఎంఎస్ ఆఫీస్ (పది లేదా ఇంటర్), హార్డ్ వేర్ అండ్ నెట్ వర్కింగ్ (డిగ్రీ/డిప్లొమా), బేసిక్ కంప్యూటర్ స్కిల్స్ (పదోతరగతి) కోర్సుల్లో మూడు నెలల పాటు శిక్షణ ఇస్తామని వివరించారు. ఆసక్తి ఉన్నవారు 8341052153, 9652577844 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

నేటి వరకు ఇంటర్ ఫీజు చెల్లింపు గడువు

హైదరాబాద్, ఫిబ్రవరి 6 (నమస్తే తెలంగాణ) : ఇంటర్మీడియట్ పరీక్ష ఫీజు చెల్లించేందుకు ఇంటర్‌బోర్డు మరో అవకాశం ఇచ్చింది. రూ.4,500 ఆలస్య రుసుముతో బుధవారం వరకు ఫీజు చెల్లించవచ్చని ఇంటర్‌బోర్డు పరీక్షల నియంత్రణాధికారి జయప్రద తెలిపారు.

మార్చి 12న పీజీఈసెట్ నోటిఫికేషన్

హైదరాబాద్, ఫిబ్రవరి 6 (నమస్తే తెలంగాణ) : ఎంఈ, ఎంటెక్, ఎం ఫార్మసీ వంటి పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే టీఎస్ పీజీఈసెట్ నోటిఫికేషన్ మార్చి 12న విడుదలకానున్నది. మార్చి 16 నుంచి మే 10 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరిస్తారు. పరీక్షలను జూన్ 6 నుంచి 9 వరకు నిర్వహిస్తారు. ఈ మేరకు మంగళవారం హైదరాబాద్ మాసాబ్‌ట్యాంక్‌లోని ఉన్నత విద్యామండలి కార్యాలయంలో పీజీఈసెట్ సెట్ కమిటీ సమావేశమై, షెడ్యూల్‌ను ఖరారు చేసింది. ఆయా షెడ్యూల్‌ను పీజీఈసెట్ కన్వీనర్ ఏ అరుణ కుమారి, కో కన్వీనర్ ప్రొఫెసర్ బీ రవీంద్రారెడ్డిలు విడుదల చేశారు.

ఎర్రచందనం స్మగ్లర్ల దాడిలో కానిస్టేబుల్ మృతి

హైదరాబాద్, ఫిబ్రవరి 6 (నమస్తే తెలంగాణ): ఏపీలోని అన్నమయ్య జిల్లాలో ఎర్రచందనం స్మగ్లర్లు రెచ్చిపోయారు. తనిఖీలు చేస్తున్న కానిస్టేబుల్‌ను వాహనంతో ఢీకొట్టి చంపిన ఘటన సోమవారం రాత్రి చోటుచేసుకొన్నది. కేవీపల్లి మండలం చీనెపల్లె వద్ద ఎర్రచందనం దుంగలు అక్రమ రవాణా అవుతున్నట్టు టాస్క్ ఫోర్స్ సిబ్బందికి సమాచారం అందడంతో సుండుపల్లి సరిహద్దు గొల్లపల్లి చెరువు వద్ద పోలీసులు మాటువేశారు. ఎర్రచందనం వాహనాన్ని కానిస్టేబుల్ గణేశ్ ఆపేందుకు యత్నించగా, అతడిని ఢీకొట్టి పరారయ్యారు. గాయపడిన గణేష్‌ను దవాఖానకు తీసుకెళ్లేలోపు ప్రాణాలు విడిచాడు. 2013 బ్యాచ్ కానిస్టేబుల్ గణేశ్, 14వ బెటాలియన్‌లో పనిచేస్తున్నాడు. ఇటీవలే గణేశ్ డిప్యుటేషన్‌పై యాంటీ స్మగ్లర్ టాస్క్‌ఫోర్స్‌కు వచ్చాడు. జిల్లా ఎస్పీ మృతుడి కుటుంబానికి రూ.30 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. స్మగ్లర్ల కోసం ప్రత్యేక బృందాలు గాలిస్తున్నట్టు ఎస్పీ తెలిపారు.

వన్‌స్టాప్ సెంటర్లుగా భరోసా కేంద్రాలు

డీజీపీ రవిగుప్తా, ఏడీజీ శిఖా గోయల్ వెల్లడి

హైదరాబాద్, ఫిబ్రవరి 6 (నమస్తే తెలంగాణ): పోక్సో నేరాలు, లైంగిక దాడులకు వన్ స్టాప్ సెంటర్లుగా భరోసా కేంద్రాలు నిలిచాయని డీజీపీ రవిగుప్తా, రాష్ట్ర ఉమెన్ సేఫ్టీ వింగ్ ఏడీజీ శిఖా గోయల్ చెప్పారు. రాష్ట్రంలో కొత్తగా మరో 8 భరోసా కేంద్రాలను అందుబాటులోకి తీసుకొచ్చినట్టు వెల్లడించారు. మంగళవారం భద్రాది–కొత్తగూడెం, జగిత్యాల, జనగాం, మంచిర్యాల, ములుగు, నాగర్‌కర్నూల్, పెద్దపల్లి, వనపర్తి జిల్లాల్లో భరోసా కేంద్రాలతోపాటు రాష్ట్ర ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీ వెబ్‌సైట్‌ను వారు వర్చువల్‌గా ప్రారంభించారు. అనంతరం డీజీపీ మాట్లాడుతూ 2013లో తెలంగాణలో ఏర్పాటైన భరోసా కేంద్రాల ద్వారా ఎంతోమంది మహిళలు, చిన్నారులు లబ్ధి పొందారని వివరించారు. నాటి నుంచి నేటి వరకు 4,782 పోక్సో కేసులు 1,163 రేప్ కేసుల్లో బాధితులకు మద్దతివ్వడంతోపాటు నిందితులకు శిక్షలు పడేలా భరోసా కేంద్రాలు విశేష చొరవ తీసుకున్నాయని వివరించారు.

జేఈఈ మెయిన్స్ రెస్పాన్స్ షీట్ విడుదల

హైదరాబాద్, ఫిబ్రవరి 6 (నమస్తే తెలంగాణ) : జేఈఈ మెయిన్–1 రెస్పాన్స్ షీట్‌ను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) మంగళవారం రాత్రి విడుదల చేసింది. దీన్ని జేఈఈ మెయిన్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది. అభ్యర్థులు తమ అభ్యంతరాలను తెలియజేసేందుకు ఈ నెల 8లోపు రూ.200 రుసుము చెల్లించాల్సి ఉంటుందని తెలిపింది. జాతీయంగా ఇంజినీరింగ్ కాలేజీల్లో ప్రవేశానికి జేఈఈ మెయిన్స్–1 పరీక్ష గత జనవరి 24 నుంచి ఫిబ్రవరి 1 వరకు నిర్వహించిన విషయం తెలిసిందే.

12 నుంచి 19 వరకు నులిపురుగుల నివారణ దినోత్సవం

బడుల్లో నిర్వహణకు విద్యాశాఖ ఆదేశం

హైదరాబాద్, ఫిబ్రవరి 6 (నమస్తే తెలంగాణ) : రాష్ట్రవ్యాప్తంగా బడుల్లో 14వ జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని ఈ నెల 12 నుంచి 19 వరకు నిర్వహించాలని పాఠశాల విద్యాశాఖ కమిషనర్ తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాలు, బడులు, కాలేజీల్లో వైద్య ఆరోగ్యశాఖ సహకారంతో ఈ కార్యక్రమ నిర్వహణకు చర్యలు చేపట్టాలని మంగళవారం ఆదేశాలు జారీచేశారు. ప్రతి ఏడాది ఫిబ్రవరి, ఆగస్టు మాసాలలో నులిపురుగుల నివారణ దినోత్సవం నిర్వహిస్తారు. ఇందులో భాగంగా 1 నుంచి 19 ఏండ్ల బాల బాలికలకు అల్బెండోజ్ గుళికలు ఇస్తారు.

నకిలీ పాస్‌పోర్టుదారులెక్కడ?

- రాష్ట్రంలోనే ఉన్నారా? ఎటైనా వెళ్లారా?
- పాస్‌ఫోటో ఆధారంగా 95 మంది పాస్‌పోర్టులపై విచారణ
- అవసరమైతే ఇంటర్‌పోల్ సహకారం : అధికారులు

హైదరాబాద్, ఫిబ్రవరి 6 (నమస్తే తెలంగాణ): తప్పుడు ధ్రువపత్రాలతో పాస్‌పోర్టులు పొందిన వారి వివరాల కోసం ఇటు తెలంగాణ సీఐడీ, అటు పాస్‌పోర్టు ఉన్నతాధికారులు దర్యాప్తు ముమ్మరం చేశారు. నిందితులను పట్టుకోవడానికి ఉన్నది ఒకే ఒక్క ఆధారం.. పాస్‌పోర్టు కోసం ఇచ్చిన పాస్‌ఫోటో మాత్రమే. సీఐడీ పోలీసులు గుర్తించిన 95 మంది శ్రీలంకకు చెందిన శరణార్థులు ఇప్పుడు తెలంగాణలోనే ఉన్నారా? లేక ఏదైనా దేశానికి వెళ్లారా? అనే దానిపై లోతుగా విచారణ జరుపుతున్నారు. ఒకవేళ తెలంగాణలో ఉంటే ఎక్కడ ఉన్నారు? ఆ పాస్‌పోర్టుతో ఏదైనా విదేశం వెళ్లారా? అని కూపీ లాగుతున్నారు. ఈ కేసులో కీలకంగా ఉన్న పాస్‌పోర్టు ఏజెంట్లు ఇప్పటికీ వారితో సత్సంబంధాలు కొనసాగిస్తున్నారా? లేదా అనేది కూడా ఆరా తీస్తున్నారు. సీఐడీ ఇచ్చిన 95 పాస్‌పోర్టులపై ఆ శాఖ ఉన్నతాధికారులు తమ సర్వర్ నుంచి వివరాలు సేకరిస్తున్నారు. ఫలానా పాస్‌పోర్టు పొందిన వ్యక్తి ఏ దేశం వెళ్లాడు? అసలు వెళ్లాడా? లేదా? అనేది చెక్ చేస్తున్నారు. ఒకవేళ దేశం దాటిన వ్యక్తులు ఎక్కడికైనా ప్రయాణం చేస్తే.. ఎయిర్‌పోర్టులోనే వారిని అరెస్టు చేసేలా ఇప్పటికే సీఐడీ అధికారులు ఆదేశాలు ఇచ్చారు.

కవ్వాల్, తాడోబా మధ్య టైగర్ కన్జర్వేషన్ రిజర్వ్

హైదరాబాద్, ఫిబ్రవరి 6 (నమస్తే తెలంగాణ): కవ్వాల్ రిజర్వ్‌కు కొనసాగింపుగా టైగర్ కన్జర్వేషన్ రిజర్వ్ ఏర్పాటు ప్రతిపాదనకు రాష్ట్ర వన్యప్రాణి బోర్డు ఆమోదం తెలిపింది. త్వరలోనే ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వానికి పంపాలని నిర్ణయించారు. కవ్వాల్ టైగర్ రిజర్వ్, తాడోబా టైగర్ రిజర్వ్ మధ్య కన్సర్వేషన్ రిజర్వ్ ఏర్పాటు కానున్నది. పులులు స్వేచ్ఛగా సంచరించేందుకు కాగజ్‌నగర్, ఆసిఫాబాద్ డివిజన్లలో మొత్తం 1492 చదరపు కిలోమీటర్ల పరిధిలో కన్సర్వేషన్ రిజర్వ్ రూపుదిద్దుకోనున్నది. సచివాలయంలో మంగళవారం జరిగిన స్టేట్‌బోర్డ్ ఫర్ వైల్డ్‌లైఫ్ సమావేశంలో మంత్రి, చైర్మన్ కొండా సురేఖ సమక్షంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. పాము కాటు వల్ల జరిగే మరణాలకు నష్ట పరిహారం అందజేయాలన్న ప్రతిపాదనలపై సమావేశంలో చర్చ జరిగింది. ఇతర రాష్ట్రాల్లో అమల్లో ఉన్న విధివిధానాలను అధ్యయనం చేసి నివేదిక సమర్పించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఎకో టూరిజం అభివృద్ధికి అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించాలని సూచించారు. త్వరలోనే రాష్ట్రస్థాయి ఎకో టూరిజం పాలసీని రూపొందిస్తామని చెప్పారు.

శాంతి 70 ఎ/సి -నారాయణగూడ 11.00,6.00PM
అర్జున్ - కూకట్‌పల్లి 6.00,9.00 | ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.30AM
మహాలక్ష్మి - కొత్తపేట్ 11.15,6.15 | శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 6.00,9.00
లక్ష్మీకళ - మూసాపేట 2.15PM | తులసి ఎ/సి - సికింద్రాబాద్
తార్కూరి - ఇ.సి.ఐ.ఎల్ 11.15,6.15 | లక్ష్మీసరసింహ - మియాపూర్ 11.00PM
PVR ఆర్.కె - బంజారాహిల్స్ 5.00PM | డి.ఎల్.ఎస్ - ఉప్పల్ 7.35PM | ప్రసాద్ ఎ/సి - ఎన్.టి.ఆర్.గార్డెన్స్
PVR పెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 4.35PM | మంత్రామాల్ - అత్తాపూర్ 4.50PM | ఎం.జె.ఆర్ - నారపల్లి 10.45PM
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 1.10PM | ఐనాక్స్ - బంజారాహిల్స్ 4.30PM | టిటిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి 10.45,7.35PM | జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 10.10PM | ఏషియన్‌రాధిక - కాప్రా 7.35PM
PVR గలేరియా - పంజాగుట్ట 1.10PM | ఎం.పి.మాల్ - కాచిగూడ 4.50PM | సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి 1.25PM
PVR ఏవిఆర్ ఎ/సి - ఎర్రమంజిల్ 1.15PM | పత్వనెక్లెస్ మాల్స్ - కవాడిగూడ 1.20PM | ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి 1.35PM
PVR ఏవిఆర్ ఎ/సి - మూసారంబాగ్ 1.25PM | అశోక ఎ/సి - వై.జంక్షన్ 3.40PM | ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్ 1.15PM
PVR ప్రైస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి 4.30PM | ఎఎంఆర్ - హాలాలి 9.30,3.30,9.30PM | సినీమూర్ - ఆర్.సి.పురం 10.30PM
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి 4.35PM | ప్లాటినమ్ - అమీర్‌పేట్ 6.30PM | ప్లాటినమ్ - గచ్చిబౌలి 7.15PM
PVR ఎఎఫ2 ఎ/సి - మల్లాపూర్ 7.50PM | ఎంక్యూబ్ - అత్తాపూర్ 1.35PM | జెపి ఎ/సి - చందానగర్ 4.15PM
లులు మాల్ - కూకట్‌పల్లి 5.15PM | సినీ స్క్వేర్ - ఉప్పల్ 7.30PM
CCPL - మల్కాజ్‌గిరి 5.05PM
ఏవిఆర్ యస్2 - వరంగల్ | బాలాజీ ఎ/సి - జగిత్యాల | యస్.ఆర్. శ్రీనివాస - మంతిని
ఆదిత్య 70 ఎ/సి - ఖమ్మం | విశ్వరూప ఎ/సి - కొత్తగూడెం | తులసి - మహబూబ్‌నగర్
సాయికృష్ణ - కరీంనగర్ | శ్రీరామ ఎ/సి - వనపర్తి | మల్టిప్లెక్స్ ఎ/సి - గద్వాల్
రాజేష్ ఎ/సి - గోదావరిఖని | వెంకటేశ్వర - మహబూబ్‌నగర్ | జెమిని ఎ/సి - మంచిర్యాల
మురాజ్ ఎ/సి - రాయచూర్

సుదర్శన్ 35 ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.30,6.00,9.30
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
విశ్వనాథ్ - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.15,6.00,9.15
శ్రీలక్ష్మి & ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.30,2.30,6.30,9.30
లక్ష్మీకళామందిర్ - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
ఆరాధన - తార్నాక 11.00,2.00,6.00,9.00
మహాలక్ష్మి - కొత్తపేట 11.00,2.00,6.00,9.00
ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 8.00PM | ఎం.పి.మాల్ - కాచిగూడ 1.20PM
PVR పెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 2.05PM | పత్వనెక్లెస్ మాల్స్ - కవాడిగూడ 4.30PM
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 4.15PM | అశోక ఎ/సి - వై.జంక్షన్ 4.15PM
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి 1.20PM | ఎఎంఆర్ - మౌలాలి 10.15PM
PVR గలేరియా - పంజాగుట్ట 10.50PM | సినీ స్క్వేర్ - ఉప్పల్ 4.30PM
PVR ఏవిఆర్ - ఎర్రమంజిల్ 1.40PM | లక్ష్మీకళ - మూసాపేట్ 9.40PM
PVR ఏవిఆర్ - మూసారంబాగ్ 4.30PM | ఎం.జె.ఆర్ - నారపల్లి 7.25PM
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 4.40PM | సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి 1.35PM
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి 4.40PM | ఎఎంబి - గచ్చిబౌలి 1.10,7.00PM
లులు మాల్ - కూకట్‌పల్లి 2.00PM | ఎఎఎ - అమీర్‌పేట్ 1.05,7.20PM
CCPL - మల్కాజ్‌గిరి 1.50PM | సినీమూర్ - ఆర్.సి.పురం 7.40PM
డి.ఎల్.ఎస్ - ఉప్పల్ 4.20PM | జెపి - చందానగర్ 10.10,4.35PM
ఐనాక్స్ - బంజారాహిల్స్ 4.40PM
జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 2.15PM

ఈనెల 9న బ్రహ్మాండమైన విడుదల

సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ (150/-, 110/-, 50/-)
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
తారకరామ 70 ఎ/సి - కాచిగూడ (టిక్కెట్ ధర : 225/- 150/-, 50/-)
అర్జున్ 70 ఎ/సి - కూకట్‌పల్లి (టిక్కెట్ ధర : 150/- 100/-)
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ (టిక్కెట్ ధర : 175/- 110/-, 50/-)
AMB ఎ/సి - గచ్చిబౌలి (టిక్కెట్ ధర : 350/-295/-)
ఎఎఎ సినిమాస్ - అమీర్‌పేట్ (టిక్కెట్ ధర : 350/- 295/-)
ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ (టిక్కెట్ ధర : 200/-)
ఐనాక్స్ - బంజారాహిల్స్ (టిక్కెట్ రేట్స్ 200/-250/-)
జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ (టిక్కెట్ రేట్స్ 200/-250/-)
ఎం.పి.మాల్ - కాచిగూడ (టిక్కెట్ రేట్స్ 200/-250/-)
పత్వనెక్లెస్ మాల్స్ - కవాడిగూడ (టిక్కెట్ రేట్స్ 200/-250/-)
అశోక ఎ/సి - వై.జంక్షన్ (టిక్కెట్ రేట్స్ 200/-250/-)
PVR ఆర్.కె - బంజారాహిల్స్ (టిక్కెట్ రేట్స్ 200/-.300/-)
PVR పెంట్రల్‌మాల్ - పంజాగుట్ట (టిక్కెట్ రేట్స్ 200/-.300/-)
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ (టిక్కెట్ రేట్స్ 200/-.300/-)
PVR ఫోరంమాల్ - కూకట్‌పల్లి (టిక్కెట్ రేట్స్ 200/-.300/-)
PVR గలేరియా - పంజాగుట్ట (టిక్కెట్ రేట్స్ 200/-.300/-)
PVR ఏవిఆర్ - ఎర్రమంజిల్ (టిక్కెట్ రేట్స్ 200/-.300/-)
PVR ఏవిఆర్ - మూసారంబాగ్ (టిక్కెట్ రేట్స్ 200/-.300/-)
రామకృష్ణ 70 - అబిడ్స్
వెంకటరమణపద్మావతి - కాచిగూడ (టిక్కెట్ ధర:150/-, 110/-, 50/-)
కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ (టిక్కెట్ ధర:150/-, 110/-, 50/-)
ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్ (టిక్కెట్ ధర:150/-, 110/-, 50/-)
సాయిరంగ ఎ/సి - మియాపూర్ (టిక్కెట్ ధర:150/-, 110/-, 50/-)
శ్రీరమణ 70 ఎ/సి - అంబర్‌పేట్ (టిక్కెట్ ధర:150/-, 110/-, 50/-)
జ్యోతి 70 ఎ/సి - ఆర్.సి.పురం (టిక్కెట్ ధర:150/-, 110/-, 50/-)
అలంకార్ ఎ/సి - లంగర్‌హౌస్ (టిక్కెట్ ధర:150/-, 110/-, 50/-)
ఈశ్వర్ - అత్తాపూర్ (టిక్కెట్ ధర:150/-, 110/-, 50/-)
గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ (టిక్కెట్ ధర:150/-, 110/-, 50/-)
సంగీత - ఆర్.సి.పురం (టిక్కెట్ ధర:150/-, 110/-, 50/-)
శివశక్తి 70 ఎ/సి - కాప్రా (టిక్కెట్ ధర:150/-, 110/-, 50/-)
శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ (టిక్కెట్ ధర:150/- 110/-, 50/-)
PVR ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి (టిక్కెట్ రేట్స్ 200/-.300/-)
PVR ఐకాన్ ఎ/సి - హైటెక్ సిటీ (టిక్కెట్ రేట్స్ 200/-.300/-)
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి (టిక్కెట్ రేట్స్ 200/-.300/-)
PVR ఎఎఫ2 ఎ/సి - మల్లాపూర్ (టిక్కెట్ రేట్స్ 200/-.300/-)
లులు మాల్ ఎ/సి- కూకట్‌పల్లి (టిక్కెట్ రేట్స్ 200/-.300/-)
సంత్రామాల్ - అత్తాపూర్ (టిక్కెట్ రేట్స్ 200/-.300/-)
డి.ఎల్.ఎల్ ఎ/సి - ఉప్పల్ (టిక్కెట్ రేట్స్ 200/-.300/-)
CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి (టిక్కెట్ ధర : 200/- 180/-)
సుధ ఎ/సి - శాలిబండ (టిక్కెట్ ధర : 200/-)
మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ (టిక్కెట్ రేట్స్ 200/-300/-)
మీరజ్ సినిమాస్ - చందానగర్ (టిక్కెట్ రేట్స్ 200/-300/-)
మీరజ్ సినిమాస్ - ఐడిఎల్ (టిక్కెట్ రేట్స్ 200/-300/-)
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి (టిక్కెట్ రేట్స్ 200/-300/-)
లక్ష్మీసరసింహ - మియాపూర్ (టిక్కెట్ రేట్స్ 200/-300/-)
లక్ష్మీకళ - మూసాపేట్ (టిక్కెట్ ధర: 175/-100/-,50/-)
మహాలక్ష్